RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

సోమవారం 20 జూలై 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 319 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## పార్లమెంట్ సమావేశాలకు సర్వం సిద్ధం

- 8 బిల్లులతో కేంద్రం రెడీ
- నీట్, అయోధ్య అంశాలపై పోరుకు విపక్షాలు సై
- సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలు
- సభలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరిన కేంద్రం
- సభలో ప్రవేశపెట్టనున్న ఎనిమిది బిల్లులు



## అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు

- ఎన్‌సీపీఐకి ఆహ్వానంపై అభ్యంతరం
- స్పీకర్ గుర్తింపు లేదన్న తృణమూల్
- వెబ్‌సైట్‌లో ఇంకా టీఎంసీ సభ్యులే
- రెబల్ ఎంపీల పార్టీపై వివాదం
- ఆహ్వానానికి కృతజ్ఞత తెలిపిన ఎన్‌సీపీఐ





### ఎస్ఐఆర్‌పై ఇన్‌ఛార్జి మంత్రులదే

# బాధ్యత

- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఆగస్టు 3 వరకు నేతలు గాంధీభవన్‌కు రావొద్దు
- సర్‌పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూమ్ సమావేశం
- పార్టీ ముఖ్యనేతలకు పలు కీలక సూచనలు చేసిన సీఎం
- సర్‌ను ఇన్‌ఛార్జ్ మంత్రులు పూర్తి పర్యవేక్షణ చేయాల్సిందే

హైదరాబాద్

ఛైర్మన్, ఇతర పదవుల కోసం గాంధీభవన్ చుట్టూ తిరిగే నాయకులకు ఇకపై అపాయింట్‌మెంట్లు ఇవ్వొద్దని, రేపటి నుంచి ఆగస్టు 3తేదీ వరకు ఎవ్వరూ గాంధీభవన్‌కు రావొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ అంశంపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో పార్టీ నాయకత్వానికి ఎస్ఐఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. సోమవారం నుంచి పది మంది ఇన్‌ఛార్జి మంత్రులు అన్ని జిల్లాల్లో ఎస్ఐఆర్‌పై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారని, పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న ఎంపీలు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇన్‌ఛార్జీలుగా ఉన్న చోట ఎంపీలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించడం కాంగ్రెస్ పార్టీకి వచ్చిన కీలక అవకాశమని, ప్రతి నాయకుడు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇప్పటికే 489 సమావేశాలు నిర్వహించినప్పటికీ, వెనుకబడిన నియోజకవర్గాల్లో ఇప్పటికైనా చురుకుదనం చూపించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. పార్టీ పరంగా ఎస్ఐఆర్ ఇన్‌ఛార్జీలుగా పనిచేస్తున్న నాయకులు పరస్పర సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, ఛైర్మన్లు బీఎల్ఓల నివేదికల కంటే బీఎల్ఏల- మిగతా3లో



### పేదల సొంతింటి కల

## సాకారం దిశగా


- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం
- పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్
- క్యూర్ పరిధిలో లక్ష ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం
- తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు

హైదరాబాద్

లహైదరాబాద్‌లోని పేదల సొంతింటి కలను నిజం చేయబోతున్నట్లు గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు 'క్యూర్' పరిధిలో లక్ష ఎల్?ఐజీ ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం శ్రీకారం చుట్టబోతున్నట్లుగా పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తు విధానం, అర్హతలు, బ్రోచర్‌ను సోమవారం - మిగతా3లో

## అక్రమ ఫీజులకు

# అడ్డుకట్ట!





- తరగతుల వారిగా ట్యూషన్ ఫీజు వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచాలి
- స్కూళ్లకు విద్యాశాఖ ఆదేశాలు
- 2023-24, 2024-25 నాటి వార్షిక పరిపాలనా నివేదికలు, ఆడిట్ నివేదికలు సమర్పించాలని ఆదేశం
- ఈ నెల 30వ తేదీలోపు సైట్‌లో అప్‌లోడ్
- లేదంటే సంబంధిత స్కూల్‌కు షో-కాజ్ నోటీసులు



## చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి

- తొలిసారిగా మాల్డోవా, నార్త్ మాసిడోనియాకు!
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు దేశాల పర్యటనకు శ్రీకారం
- తొలిసారిగా మాల్డోవా, నార్త్ మెసిడోనియాకు వెళ్లనున్న భారత రాష్ట్రపతి
- మూడు దశాబ్దాల తర్వాత రొమేనియాలో ముర్ము పర్యటన
- వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండాగా ఈ చారిత్రక యాత్ర

## గృహజ్యోతిపై

# ఎల్‌నినో ప్రభావం

- ఎల్‌నినో ఎఫెక్ట్‌తో తగ్గిన గృహజ్యోతి వెలుగులు
- జీరో బిల్లుకు దూరమవుతున్న లబ్ధిదారులు
- వర్షాభావ పరిస్థితుల వల్ల పెరుగుతున్న ఉక్కపోత
- ఎక్కువగా విద్యుత్ వాడుతూ జీరో బిల్లుకు దూరం
- ఉచిత కరెంటు బిల్లు పొందే అవకాశాన్ని కోల్పోయిన 7 శాతం మంది



హైదరాబాద్

వర్షాకాలం మొదలై నెలన్నరవుతోంది. కానీ వానల జాడ మాత్రం లేదు. ఎల్‌నినో ప్రభావంతో వానదేవుడు కురవకుండా మొఖం చాటేశాడు. వర్షాభావ పరిస్థితుల్లో ఎండ తీవ్రత వల్ల ఉక్కపోత ఎక్కువగానే ఉంది. జులైలోనూ ఏసీలు, కూలర్లు నడిపించాల్సిన పరిస్థితి నెలకొంది. దీనివల్ల గృహ, వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలకు విద్యుత్తు వినియోగం భారీగా పెరిగింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి దారుణమైన పరిస్థితులు లేవని అధికారులు చెబుతున్నారు. అయితే ఈ ప్రభావం గృహజ్యోతి పథకంపై పడుతుంది. విద్యుత్తును ఎక్కువగా వాడడం వల్ల చాలా మంది లబ్ధిదారులు జీరో బిల్లుకు దూరమవుతున్నారు. గతేడాది పోలిస్తే ఈసారి 7 శాతం మంది ఉచితంగా - మిగతా3లో

# ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం





:రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంత్రి సందర్శించి పాఠశాలలోని విద్యా, క్రీడా, మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై ప్లేగ్రౌండ్‌లో కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ పాఠశాలను చూసి సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక విద్యా వాతావరణం, డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, విశాలమైన క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తమ చిన్నతనంలో ఇలాంటి సౌకర్యాలు లేకపోయినా కష్టపడి చదివి ఎదిగామని, ప్రస్తుతం విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని, తల్లిదండ్రుల ఆశలు, త్యాగాలను గుర్తుంచుకోవాలని, ఓటమిని చూసి నిరాశ చెందకుండా నిరంతర సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో ఏర్పడే స్నేహాలు జీవితాంతం నిలుస్తాయని, పరస్పర గౌరవం, సహకారం, ముఖ్యంగా బాలికలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విజయం అనేది ఒక్కరోజులో రాదని, ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత కూడా వినయాన్ని కోల్పోకుండా నిరాడంబరంగా ఉండటమే నిజమైన గొప్పతనమని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుంచి భవిష్యత్తులో వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, పరిపాలనా అధికారులు తయారై రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేస్తూ డైట్ ఛార్జీల పెంపు, విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం ద్వారా ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో నాణ్యమైన విద్యను అందించేలా ఆధునిక మౌలిక వసతులతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కృతజ్ఞతాభావంతో చదువుకోవాలని సూచించారు. విజయం అంటే కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదని, ఎంచుకున్న ప్రతి రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో శ్రమించాలని చెప్పారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నిరంతర కృషితో ప్రతి విద్యార్థి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, మంచాల్ తహశీల్దార్, ఆరుట్ల సర్పంచ్ శోభారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నరసింహారావుపాలెం గ్రామ శివారులోని అగస్త్య పీఠంలో గాయత్రీ దేవి అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కలసి పాల్గొన్న డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.




ఈ ఆధ్యాత్మిక పూజల్లో సుమారు 1,500 మంది మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ వేడుక లో నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమం లో ఆగస్త్యాపీఠం స్వామీజీ డాక్టర్ జగన్మోహనరావు గారిని మరియు వీరులపాడు ఎంపీపీ కోటేరు లక్ష్మి గారిని సన్మానించారు.

## మేడ్చల్-- మల్కాజిగిరిలో ప్రజాకవి అందెశ్రీ గారి స్మృతి వనం శంకుస్థాపన కార్యక్రమ గౌరవ అతిధులు శ్రీ సీఎం రేవంత్ రెడ్డి గారు మరియు మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.

మహాను న్యూస్ జులై 19 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. ఈరోజు




మేడ్చల్--- మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ లో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత ప్రజాకవి అందశ్రీ గారి స్మృతి వనం, విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమానికి గౌరవ ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, స్థానిక కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ సంయుక్తముగా కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామం లో పార్టీ కార్యకర్త బొక్క కోటేశ్వరమ్మ గారి మనుమరాలి నూతన వస్త్రా బహుకరణ కార్యక్రమం లో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని కలిసిన దుబ్బాక డెవలప్మెంట్ ఫోరమ్, అఖిలపక్ష నాయకులు

యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ దుబ్బాకలోనే నిర్మించాలని వినతి పత్రం



**దుబ్బాక, మహాన్ న్యూస్,, జులై 19:** దుబ్బాక మండలం మరియు పట్టణ మున్సిపల్ అఖిలపక్ష నాయకులు ఆదివారం రోజు స్థానికుగా ఏర్పాటు చేసిన ప్రతినిధిత్వ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డినిని కలిసి, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 200 కోట్ల రూపాయల నిధులతో నిర్మించాలని యోచిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌ను దుబ్బాక పట్టణంలోనే స్థాపించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.వినతి పత్రంలో స్థానిక ప్రజాస్వామ్య అభివృద్ధి, ఈ ప్రాంతంలోని విద్యార్హతల మరింత పెంపు మరియు బాల్య విద్యకు అందుబాటు కల్పించే ప్రయోజనాలను ప్రత్యేకంగా చెప్పి, స్కూల్ ఏర్పాటును దుబ్బాకలోనే కావాలని బోధించారు. దుబ్బాక డెవలప్మెంట్ ఫోరమ్ నాయకులు, మున్సిపల్ కలెక్టర్‌పై, ఉపాధ్యాయ శ్రేణుల పరిరక్షణ మరియు మౌలిక సదుపాయాల పుష్కలమైన ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హామీ ఇవ్వాలని కోరారు.వినతి పత్రాన్ని స్వీకరించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి మీరు సమక్షంగా సమస్యలకు అహంకారంగా స్పందిస్తూ, పోస్టు చేసిన అభ్యర్థనలను గణనీయంగా వాటి గురించిన మంత్రికి అందజేస్తానని, దుబ్బాక ప్రాంతంలోనే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేయించడం కోసం ప్రభుత్వం ముందు చూపుతో తగిన చర్యలు తీసుకుంటుందని హామీ చెప్పారు. ఆయన మాట్లాడుతూ, "ప్రాంతీయ శిక్షణకు, విద్యామార్గం విస్తరణకు ఇది కీలకమైన ప్రాజెక్ట్. మీ వినతిని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్ళుతాను" అని గుర్తుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక అఖిలపక్ష రాజకీయాల నాయకులు ముఖ్యంగా పాల్గొన్నారు. స్థానిక ప్రజారోగ్య, రోడ్డు, నీటి సమల్పన వంటి అంశాలపై కూడా నేతలందరినీ పురోగతి కోరుతూ ప్రత్యేకంగా చర్చలు జరిగాయని డెవలప్మెంట్ ఫోరం వివరణలో పేర్కొన్నారు.అధికార ప్రతినిధుల వద్ద వినతి పత్రం సమర్పణతో యంగ్ ఇండియా రిసిడెన్షియల్ స్కూల్ దుబ్బాకలోనే నిర్మించాలని స్థానిక నేతలు ఆకాంక్ష వ్యక్తం చేశారు; చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రాజెక్ట్‌ను మంత్రి దృష్టికి తీసుకెళ్ళే హామీ ఇచ్చారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్యం దాసు గారిని పరామర్శించిన డాక్టర్ మొండితోక జగన్మోహన రావు గారు.



అనారోగ్య కారణంగా విజయవాడ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న వైయయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నందిగామ మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్నెం దాసు గారిని నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు, పార్టీ నాయకులతో కలసి పరామర్శించి, వారి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరలోనే కోలుకొని యధావిధిగా పార్టీ కార్యకలాపాలలో పాల్గొంటారని తెలిపారు.

## పేరుపోగు క్రాంతి కుమార్ కుటుంబానికి అండగా నిలిచిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



జూలై 2న క్రాంతి కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు క్రాంతి కుమార్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు క్రాంతి కుమార్ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు 10 లక్షల రూపాయల చెక్కులను క్రాంతి కుమార్ కుటుంబ సభ్యులకు అందజేసిన నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు. రాష్ట్ర రాజ సెల్ అధ్యక్షులు టి.జే.ఆర్.సుధాకర్ బాబు గారు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ గారు, మాజీ ఎంపీ నందగం సురేష్ గారు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారు, వైస్సార్సీపీ సెల్ నాయకులు ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ రావు గారు మాట్లాడుతూ కృష్ణలంక సిఐ నాగరాజు వేధింపులు తాళలేక క్రాంతికుమార్ ఆత్మహత్య చేసుకున్నడని వారి కుటుంబ సభ్యులు వాపోయారని తెలిపారు. ప్రజలకు రక్షణ శాంతిభద్రతను కల్పించవలసిన వ్యవస్థలు తెలుగుదేశం ప్రభుత్వం లో పూర్తిగా విఫలమయ్యాయని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం లో వ్యవస్థలు ఎలా పనిచేస్తున్నాయో క్రాంతికుమార్ ఆత్మహత్య ఒక ఉదాహరణ అని అన్నారు. అలానే సాయి కృష్ణ అనే యువకుడిని లాకప్ డెత్ చేసి వారి కుటుంబ సభ్యులకు తన మృతదేహాన్ని కూడా ఇవ్వకుండా బూడిద చేసి బూడిదను కూడా వారికి మిగల్చకుండా చేసారని పేర్కొన్నారు. అదేవిదంగా గుంటూరు నగరంలో తెలుగుదేశం నాయకుడు నడి రోడ్డు పై ఒక మహిళను వివస్త్రను చేసి సంఘటన కు వారి పై చర్యలు లేవు అన్నారు. మహిళా హోం మంత్రి అయ్యుండి కూడ ఇలాంటి ఘటనలు జరుగుతున్న కూడా స్పందించకపోవడం విచారకరం అని అన్నారు. నూజివీడులో వారి సొంత పార్టీ ఐటీడీపీ కార్యకర్త అయిన మణిరత్నం అనే దళిత యువకుడిని తెలుగుదేశం నాయకులను ప్రశ్నించాడని వారు కార్లతో గుద్దించి హతమార్చాలని చూశారన్నారు. వారి ధన దాహానికి మరి ఎందరూ బలి అవ్వాలో అని జగన్మోహనరావు గారు ప్రశ్నించారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు రాజకీయాలకు అతీతంగా మానవతాభావనతో క్రాంతి కుమార్ కుటుంబాన్ని కానీ, సాయి కృష్ణ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొని అండగా నిలిచారని తెలితెలిపారు

## సిద్ధాపుర్ డంపింగ్ యార్డ్ జీవోను రద్దు చేయాలని మంత్రి జూపల్లికి వినతి



**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 19:** సిద్దాపుర్ గ్రామ పరిధిలో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటుకు విడుదలైన జీవో నం 641 ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ జేఏసి ఛైర్మన్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, సర్పంచ్ బాసు నాయక్, ఆగిరు రవి కుమార్ గుప్తా మరియు పరిసర గ్రామాల ప్రజలు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ డంపింగ్ యార్డు వల్ల స్థానికులకు అనేకమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# అడిగోపుల వెంకటరత్నం గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు అడిగోపుల వెంకటరత్నం గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం అడిగోపుల వెంకటరత్నం ఒక ప్రఖ్యాత కవి రచయిత ఆయన రచించిన కవితలు అవధులు లేని ఆలోచన శక్తితో బలమైన భావవ్యక్తీకరణతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించి తనదైన మార్గంలో వాటికి పరిష్కార మార్గాలను ప్రతిపాదించాడు అపూర్వమైన భావ చిత్రాలతో సర్వాంగీకరంగా ప్రతి కాత్మేకలు పరుచుకుని ప్రతి కవిత సరళ సుందరం అర్ధవంతం సమాజ స్థాపన పేదరికం నిర్మూలన పురుషాధిక్యత అంటరాని వెధవలైన వాటిని గురించి ఉంటుంది వీరి జననం, 1 జూలై 1945 కొత్త వంగల్లు గ్రామం కొడవలూరు మండలం నెల్లూరు జిల్లా నివాసం తిరుపతి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో మరణము 19 జూలై 20 24 మరణస్థలం తిరుపతి గుత్తి సివిల్ ఇంజనీర్ భాగస్వామి అడిగోపుల పద్మజ సంతానం అడిగోపుల మాధవి అడిగోప్ప శ్రీకాంత్ అడిగోకుల శాంతి తల్లితండ్రులు అడిగోపుల వెంకటయ్య తండ్రి అడిగోపుల వెంకట సుబ్బమ్మ తల్లి మంచి మనిషిగా ఉండి కావలసిన అంత కవిత్వం రాయొచ్చు అన్న జర్మన్ తత్వజ్ఞుడు బోధి మాటల్ని అడిగోప్పల నిజం చేశాడు వీరి కవిత్వంలో నిబద్ధత నిరాడంబర వృత్తిపట్ల నిజాయితీ ప్రభుత్వ అభివృద్ధితో కూడిన ఒక పెద్ద బాధ్యత కనిపిస్తాయి ఈ సందర్భంగా ఎరిక్ ఫామ్ అన్న మాటలు గుర్తొస్తాయి తన జీవితాన్ని సమాజాన్ని మనుషుల్ని వింతగా ప్రేమిస్తాడో అభిమానిస్తారో తన కవిత్వాన్ని అంతే ప్రేమిస్తాడు విద్యభ్యాసం బాల్యం వెంకటరత్నం నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం కొత్త వంగల్లు గ్రామంలో ఉన్నత పాఠశాల విద్య అభ్యసించారు కావలిలోని జవహర్ హారతిలో కళాశాల విద్యను పూర్తి చేశారు తిరుపతి చెన్నైలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు సంఘ సేవకు ప్రశంసలు 1986లో విజయవాడ లైన్స్ క్లబ్ వారి ప్రశంసా పత్రం లభించింది , 1986, 1987 నాగార్జున యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి తెలుగు గ్రామీణ క్రాంతి పథకం కింద అభివృద్ధి పనులు చేసినందుకుగాను ప్రశంసా పత్రం లభించింది 1987 నుండి 1988 వరకు నాగార్జున యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించినందుకు కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల శాఖ నుండి ప్రశంసాపత్రం లభించింది వీరి మరణం 19 జూలై 20 24 రోజున ఈయన తిరుపతిలో తుది శ్వాస విడిచారు ఈరోజు వీరి వర్ధంతి సందర్భంగా వీరికి ఘన నివాళు

అడిగోపుల వెంకటరత్నం



అడిగోపుల వెంకటరత్నం

లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న దామెర రాములు గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్

ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న తామెర రాములు గారికి అభినందనలు శుభాకాంక్షలు కర్నాటి మనోహర్ మహేశ్వరం తెలంగాణ నిర్మాణం కోసం ఉద్యమించిన కవులలో దామెర రాములు ప్రముఖుడు అతను 2013 సంవత్సరాని గాను తెలుగు విశ్వవిద్యాలయం వారు రచన కవిత విభాగంతో తీర్చి పురస్కారాన్ని ప్రకటించారు జననం తామెర రాములు 19 జూలై 1954 హవేలీ శాయంపేట గీసుకొండ మండలం వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్రం వృత్తి వైద్యుడు మొత్తం హిందూ భార్య శోభారాణి సంతానం వరుణ్ వాసు తండ్రి మెట్టయ్య తల్లి నరసమ్మ జీవిత విశేషాలు ఇతను వరంగల్ జిల్లా గీసుకున్న మండలం శాయంపేట గ్రామంలో 19 జులై 1954 రోజుల మెట్టయ్య నరసమ్మ దంపతులకు జన్మించిన దళిత కుటుంబంలో పుట్టిన ఇతడు సమాజం నుండి వివక్షను అవమానాలను ఎదుర్కొని వాటిని అధిగమించడానికి విద్యార్థి దశ నుండి వామపక్ష భావాలను ఆకర్షితులై ఉద్యమాలవైపు మళ్ళీ అక్షరాన్ని ఆయుధంగా మలుచుకున్నారు విప్లవ విద్యార్థి సంఘాలలో చురుకుగా పాల్గొన్న గాంధీ వైద్య కళాశాల నుండి ఎంబిబిఎస్ చేసి కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎండి చదివాడు కొంతకాలం ప్రభుత్వ డాక్టర్ గా పనిచేసి ప్రస్తుతం అదిలాబాద్ జిల్లా నిర్మల్లో స్థిరపడి అక్కడ స్వతంత్రంగా నర్సింగ్ హోమ్ను నడుపుతున్నాడు విరసం విప్లవ రచయితల సంఘం సిటీ యూనియన్ కన్వీనర్ గా కాకతీయ యూనివర్సిటీ బోర్డు మెంబర్గా నిర్మల్ ఐఎంఏ అధ్యక్షుడిగా తెలంగాణ రచజా సంఘం వేదిక రాష్ట్ర కార్యదర్శిగా వివిధ పదవులు నిర్వహించారు పురస్కారాలు వచన కవిత విభాగంలో తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారం 2013 రంజని కొందుర్తి అవార్డు కళ ఎలా అవార్డు ఎక్రే అవార్డు సినారె సాహిత్య పురస్కారం చికిత్స రత్న బిరుదు ఇన్ని అవార్డులు పొందిన వరంగల్ బిడ్డకు అభినందనలు శుభాకాంక్షలు మరిన్ని పుట్టినరోజు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భార్య బిడ్డలతో బంగారు జీవితాన్ని గడపలను కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి

దామెర రాములు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల కవి సమ్మేళనంలో కవితాగానం చేస్తున్న దామెర రాములు

ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరు కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# మంగళ్ పాండే గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు మంగల్ పాండే గారి జయంత్ సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మంగళ్ పాండే జననం 19 జూలై 1827 రోజున జన్మించినాడు మరణం 8 ఏప్రిల్ 1857 ఈస్ట్ ఇండియా కంపెనీ 34వ బెంగాల్ రెజిమెంట్ ఎందుకు ఒక సిపాయి మండల్ పాండే 19 జూలై 1827 తేదీన ఉత్తర ప్రదేశ్ లోని నాకు వద్ద దివాకర్ పాండేకి పుత్రుడిగా జన్మించాడు చిన్నతనంలో శాస్త్ర అధ్యాయం నామ్ వద్దనుకొని శాస్త్రవిద్యను అభ్యసించాడు తాను 9 సంవత్సరాల వయసులో ఉన్నప్పుడే బ్రిటిష్ వారి సైన్యంలో చేరాడు తాను చూపించిన అద్వితీయ ప్రతిపక్షం అనేది కాలంలోనే తాను సైనిక తల నాయకుడిగా ఎన్నుకోబడ్డాడు జన్మస్థలం నగ్వ బలియా మరణస్థలం భారత్ పూర్ కలకత్తా భారతదేశం 1857 లో సిపాయిల తిరుగుబాటు కలకత్తా దగ్గర భారత్ పూర్ వద్ద 27 మార్చ్ 1857 మధ్యాహ్నం డ్యూటీనెంట్ బాగ్ వద్ద బ్రిటిష్ అధికారిని కాల్చి చంపాడు ఎందుకు కారణం బ్రిటిష్ వారు సిపాయులకు ఆవు కొవ్వు పంది కొవ్వును పూసి తయారుచేసిన తూటాలు ఇచ్చేవారు ఆ తూటాలని నోటితో కొరికి తొక్క తొలగిస్తేనే పేలుతాయి హిందూ ముస్లిం ఇద్దరికీ నచ్చలేదు ఈస్ట్ ఇండియా కంపెనీ 34వ బెంగాల్ రెజిమెంట్ యందు ఒక సిపాయి స్వాతంత్ర సమరయోధుడు సుమారు రెండు దశాబ్దాలు మన దేశాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుని పరిపాలించిన బ్రిటిష్ వారిపై యుద్ధాన్ని ప్రకటించిన తొలి స్వాతంత్ర సమరయోధులు మంగల్ పాండే అప్పటివరకు బ్రిటిష్ వారి పెత్తనానికి తలకి వాళ్ళు చేస్తున్న అరాచకాలు అవమానాలు మౌనంగా భరించిన భారతీయుల ఆలోచనలను స్వేచ్ఛ స్వాతంత్రాల సాధనవైపు అందించిన ఘనత మంగళ్ పాండేదే బాగును చంపినందుకుగాను అతనిని బ్రిటిష్ వారి న్యాయాలయానికి తీసుకు వెళ్తాం అనే నాటకం చెప్పి బహిరంగంగా అత్యంత కిరాతకంగా చంపారు మంగళ పాండే పై సినిమాలు 2005లో మంగళ్ పాండే ఒక హిందీ సినిమా తీశారు ఇందులో కథానాయకుడిగా అమీర్ ఖాన్ నటించిన తపాల పిల్ల భారత ప్రభుత్వం మంగళ్ పాండే గౌరవార్ధం 1984 అక్టోబర్ 5న ఒక తపాల పిల్లను విడుదల చేసింది దీని చిత్రకారులు ఢిల్లీకి చెందిన సి ఆర్ ప్రకాష్ మొదటి స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మంగళ్ పాండే అనుచరులు దాదాపు 700 మంది సైనికులను ఈ విధంగా ఫిరంగి గుళ్ళ ద్వారా శరీరాన్ని ముక్కలుగా చేసి హింసించి చంపితే వారి త్యాగాల పచ్చిఫలం మనం అనుభవిస్తున్నా స్వాతంత్రం 1857 సిపాయిల తిరుగుబాటు ఈరోజు వీరి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ శ్రద్ధాంజలి నటిస్తున్న



నివాళులర్పిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య ఫోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు బి సి ఐ ఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ కేంద్ర మంత్రులు డాక్టర్ తంగ బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం


# కాంగ్రెస్ నాయకులు మైసి గారి శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వినాయక నగర్ కాలనీవాసులు.

**మహాన్ న్యూస్ జులై 19 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బౌదురుపల్లి 294 డివిజన్ నూతనంగా నియమితులైన మైసి గారి శ్రీనివాస్ గారికి తన నివాసంలో వినాయక నగర్ వాస్తవులు( 294 డివిజన్) మైస గాని శ్రీనివాసన్ కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.





## సమర్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్




స్వర్గస్తులు సమర్ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం సమర్ ముఖర్జీ గారి జననము , 7 నవంబర్ 1913 రోజున జన్మించినాడు మరియు వీరి యొక్క మరణం 18 జూలై 2013 రోజున మరణించడం జరిగింది భారతదేశంలో చెందిన రాజకీయ నాయకుడు ఆయన ఆవురాల్లోక్సభ నియోజకవర్గం నుండి మూడుసార్లు లోక్సభ సభ్యుడుగా ఎన్నికయ్యారు సమర్ముఖ జీ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ పోలిరు సభ్యుడు పదవీకాలం 1978 నుండి 1992 వరకు సిఐటియు ప్రధాన కార్యదర్శి పదవీకాలం 1983 నుండి 1999 వరకు లోక్సభ సభ్యుడు పదవీకాలం 1971 నుండి 1984 వరకు హౌరా నియోజకవర్గ రాజ్యసభ సభ్యులు పదవీకాలం 1986 నుండి 1993 వరకు వ్యక్తిగత వివరాలు జననం 7 నవంబర్ 1913 బ్రిటిష్ ఇండియా మరణం 18 జూలై 2013 వయసు 99 సంవత్సరం అబ్బా కలకత్తా భారత దేశంలో మరణించిన జాతీయత భారతీయుడు నివాసం హౌరా వృత్తి రాజకీయ నాయకులు రాజకీయ జీవితం సమర్ ముఖర్జీ 1940లో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ పార్టీ ద్వారా రాజకీయాలకు వచ్చి పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసి 1957 నుండి 1971 వరకు పశ్చిమ బెంగాల్ శాసనసభ సభ్యుడిగా ఎన్నికై ఆ తర్వాత 1971 నుండి 1977 మరియు 1980లో జరిగిన లోక్సభ ఎన్నికలలో హౌరా లోక్సభ నియోజకవర్గం నుండి వరుసగా మూడుసార్లు లోక్సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు ఆయన 1986 డిసెంబర్ 29 నుండి , 9 జూలై 1993 వరకు 1986లో పశ్చిమ బెంగాల్ నుండి రెండుసార్లు రాజ్యసభ సభ్యులుగా పని చేసినారు ఈరోజు వీరి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగ బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## రేఖ గుప్తా ఢిల్లీ ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న గౌరవ భారత దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రివర్యులు శ్రీమతి రేఖ గుప్తా గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఆమె ఢిల్లీ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకురాలు ఢిల్లీ శాసనసభకు 2025 ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో శాలిమార్ బాగ్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై ఫిబ్రవరి 20 రోజున ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు తొమ్మిదవ ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారంలో ఉన్న వ్యక్తి అధికార ప్రారంభం 20 ఫిబ్రవరి 20 25 ఢిల్లీ శాసన సభ్యురాలు ప్రస్తుతం పదవిలో అధికారకాలం 8 ఫిబ్రవరి 20 25 వ్యక్తిగత వివరాలు 19 జులై 1974 ప్రస్తుత వయస్సు 52 సంవత్సరములు జులాన హర్యానా రాష్ట్రం భారతదేశంలో జాతీయత భారతీయురాలు రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ భాగస్వామి మనీష్ గుప్తా జననం విద్యాభ్యాసం రేఖ గుప్త 1974 జూలై 19న హర్యానాలోని జుల్నాలో జై భగవాన్ జిందాల్ ఊర్మిళా జిందాల్ దంపతులకు జన్మించింది ఆ తరువాత రెండేళ్లకే ఆమె తండ్రి ఉద్యోగరీత్యా ఢిల్లీకి వచ్చి స్థిరపడడంతో ఆమె విద్య అభ్యాసం అంత ఢిల్లీలో పూర్తిచేసి 1992లో ఢిల్లీ విశ్వవిద్యాలయం పరిధిలోని దౌలత్రామ్ కళాశాల నుండి పట్టభద్రురాలై 2022 లో మీనట్ లోని చౌదరి చరణ్ సింగ్ విశ్వవిద్యాలయం పరిధిలోని ఫజియాబాద్ లోని ఐ ఎం ఐ ఆర్ సి కాలేజీ ఆఫ్ లాభైనా నుండి ఎల్ఎల్బి పూర్తి చేసింది వ్యక్తిగత వివరాలు రేఖ గుప్త 1998లో పారిశ్రామికవేత్త మనీష్ గుప్తాను వివాహం చేసుకుని ఈ దంపతులకు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు రాజకీయ జీవితం రేఖా గుప్త దౌలత్రామ్ కాలేజీలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో ఏబీవీపీ నుంచి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించింది 1996లో ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షురాలిగా పనిచేసే ఆ తరువాత భారతీయ జనతా పార్టీ ద్వారా క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చి పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసి 2007 నుండి 2014 వరకు ఢిల్లీలోని ఉత్తరి పితంపుర వార్డ్ కౌన్సిలర్గా ఎన్నికై 2007 నుండి 2019 వరకు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ లో మహిళా సంక్షేమం శిశు అభివృద్ధి కమిటీ చైర్పర్సన్ గా 2012లో జరిగిన ఎన్నికలలో ఉత్తరి పితం పురాణం నుంచి వరుసగా రెండోసారి కౌన్సిలర్ గా ఎన్నికై దక్షిణ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా పనిచేసే 2015 ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో షాలిమార్ బాబు శాసనసభ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి ఆప్ అభ్యర్థి బంధన కుమారి చేతిలో, 10,978, ఓట్ల తేడాతో ఓడిపోయింది రేఖ గుప్తా 20 20 ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో శాలిమార్ బాగ్ శాసనసభ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి అభ్యర్థి ఆప్ బంధనాకుమారి చేతులు, 3440, ఓట్ల తేడాతో ఓడిపోయింది ఆమె 2022 లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో షాలిమార్ బాగ్ బి నుండి తొలిసారి బిజెపి కార్పొరేటర్గా ఎన్నికైనది రేఖ గుప్త 2025 ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో శాలిమర్ భాగు శాసనసభ నియోజకవర్గ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప పద్ధతి అభ్యర్థి బంధన కుమారి పై, 29,595, ఓట్ల మెజార్టీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనది ఆమెను ఫిబ్రవరి 19న బిజెపి శాసనసభ పక్కిన నేతగా ఎన్నుకున్న అనంతరం ఢిల్లీ ముఖ్యమంత్రిగా భారతీయ జనతా పార్టీ ప్రకటించగా ఫిబ్రవరి విలువైన ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసింది ఈరోజు రేఖ గుప్తా గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

మహాన్ న్యూస్

# నెదురు గొమ్ముల ఎతి రాజారావు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్


ఈరోజు నెదురు గొమ్ముల యతి రాజారావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం నెదురుగొమ్మల యతి రాజారావు మాజీ మంత్రి సుదీర్ఘకాలం 35 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యునిగా పనిచేసిన సీనియర్ తెలంగాణ ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకుడు వీరి జననం 17 జూలై 1930 జన్మస్థలం వడ్డే కొత్తపల్లి గ్రామం కోడగండ్ల మండలం వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్రం భారతదేశ మరణము, 3 జూన్ 2001 వడ్డే కొత్తపల్లి గ్రామంలో మరణించడం జరిగింది జాతీయత భారతీయుడు వృత్తి రాజకీయ నాయకుడు రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ భాగస్వాములు నెదురు గుమ్మల విమలాదేవి సంతానం నెదురు కొమ్ముల సుధాకర్ రావు ప్రదీప్ రావు నవీన్ కుమార్ రావు ప్రవీణ్ కుమార్ రావు సురేంద్రరావు ఒక కూతురు రేణుక దేవి బాల్యం కుటుంబం నేదురు కొమ్ముల యతి రాజారావు వడ్డే కొత్తపల్లి కొడగండ్ల చిన్న వయసులోనే ఉద్యమాలతో నే అతని జీవితం ఆరంభమైంది 1940 దశకంలోనే నిజాం రాజుకు జమీందార్ విసునూరు దొర రాపాక రామచంద్రారెడ్డి వారి కుటుంబం జానమ్మ బాబు దొర జగన్మోహన్ రెడ్డి వారు ప్రజలని హింసలు పెడుతుంటే చలించి గ్రామాల్లో యువకులతో వారికి వ్యతిరేక ఉద్యమాలను చేయించిన ధైర్యవంతుడు ఎత్తి రాజారావు యతి రాజారావు భార్య నిదురు గొమ్ముల విమల దేవి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ్యులుగా 1967 నుండి 1972 వరకు పనిచేసింది వీరి పెద్ద కుమారుడు కూడా నేదురు గుమ్ముల సుధాకర్ రావు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ్యులుగా 1999 నుండి 2004 వరకు పని చేసిన అరుదైన చరిత్ర అప్పటి చెన్నూర్ పాత ఇప్పటి పాలకుర్తి నియోజకవర్గం కి ఈ ప్రత్యేకత ఉంది వ్యక్తిగత జీవితం ముందు నుండి ఎత్తి రాజారావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆ పార్టీతో విడిపోతూ 1984 నుండి 1985 వరకు సాగింది 1957లో స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి నేదురు గుమ్మల యతి రాజారావు ఓడిపోయాడు ఎస్ వి కే ప్రసాద్ ఆంధ్ర గెలిచాడు ఎత్తి రాజారావు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి 1959లో సమితి అధ్యక్షుడిగా ఎన్నికైనడు ఆ రోజుల్లో ఆ పదవికి మంచి విలువ ఉండేది పదవీకాలం 1959 నుండి 1964 వరకు ఆ పదవిలో మూడు ఏళ్లు ముఖ్య అనుచరుడు కొందరి మధుసూదన్ రెండు ఏండ్లు పనిచేశాడు రాజకీయ జీవితం 1962లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి నెమరుగమ్మల ఎత్తి రాజారావు శాసనసభ్యుడుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రాములు వడ్డే కొత్తపల్లి పై గెలిచాడు దాంతో కాంగ్రెస్ పార్టీలో ఉండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినందుకు ఆరు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ఎత్తి రాజారావును బహిష్కరించింది 1962 నుండి 1967 వరకు శాసనసభ్యుడుగా పని చేశాడు 1967లో మళ్లీ ఎన్నికలు వచ్చాయి కాంగ్రెస్ పార్టీ బహిష్కరించింది ఇంకా ఒక్క సంవత్సర కాలం ఉంది టిక్కెట్ ఇవ్వలేం అన్నారు ప్రతి రాజారావుకి కానీ మీరు సూచించిన వారికి ఇస్తామన్నారు ముఖ్య అనుచరుడు అప్పటి ఇమ్మడి లక్ష్మయ్య నాంచారి మడూర్ తొర్రూర్ శ్రీరామ్ అప్పయ్య పెద్ద వంగర కొడగండ్ల కానీ ఊహించని విధంగా భార్య నేదురు కొమ్మల విమల దేవికి పెద్దింటి ఆడవారు తెరచాటు ఉండేవారు టిక్కెట్ ఇప్పించాడు ఎత్తి రాజారావు నల్ల నర్సింలు కమ్యూనిస్టు పార్టీను ఓడించి లాంటిది 67 నుండి 1972 వరకు శాసనసభ్యుడిగా పని చేశాడు నెమరుగమ్ముల విమల దేవి 1972 మళ్లీ ఎన్నికలు వచ్చాయి కాంగ్రెస్ పార్టీ మళ్లీ టికెట్ యతి రాజారావుకు వేయలేదు ఇందిరాగాంధీ ఆడవారు శాసనసభ్యులుగా విమల దేవి ఆంధ్ర ప్రదేశ్ మొత్తంలో ఒక్కరే విమలాదేవి కాంగ్రెస్ పార్టీ మనీ టికెట్ ఇందిరాగాంధీ విమలాదేవిని ఓడించి కొందరు మధుసూదన్ రెడ్డి గెలిచాడు మధుసూదన్ రెడ్డి ఓ కరపత్రం తీసి విమలాదేవి పై లేని పోనీ ఆరోపణలు చేసి గెలిచాడు అని యతి రాజారావు శంకర్ లాయర్ హైకోర్టు వెళ్లారు ఈ కేసును హైకోర్టు కొట్టివేసింది ఇతి రాజారావు ముఖ్య అనుచరుడు అప్పటి ఇమ్మడి లక్ష్మయ్య నాంచారి తొర్రూరు ప్రోత్సాహంతో సుప్రీంకోర్టు వెళ్ళాడు మధుసూదన్ రెడ్డి ఎన్నికలదని తీర్పు ఇచ్చింది అప్పటికి 1972 నుండి మధుసూదన్ రెడ్డి శాసనసభ్యుడిగా రెండు సంవత్సరాల ఆరు నెలలు ఉన్నాడు 1975లో చెన్నూరు పాత పాలకుర్తి శాసనసభ నియోజకవర్గం మళ్ళి బై ఎన్నికలు వచ్చాయి నేదురుగమ్ముల యతి రాజారావు శాసనసభ్యుడుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైనాడు అప్పటినుండి 1975 నుండి 1999 నెమరు గొమ్ముల యతి రాజారావు శాసనసభ్యులుగా గెలిచాడు రెండుసార్లు మంత్రిగా అయ్యాడు 1983 నుండి



1984లో నందమూరి తారక రామారావు చేయ్యెత్తి జై కొట్టు తెలుగోడా అంటూ తెలుగువారిని అతని వైపు ఆకర్షించుకున్నాడు ఆంధ్రప్రదేశ్ మొత్తం తెలుగుదేశం పార్టీ స్థాపించి ముఖ్యమంత్రి అయ్యాడు. అంతటి రామారావు గాలిలో కూడా చెన్నూరు పాత పాలకుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి 85లో కొందూరు వెంకటరామిరెడ్డి దాట్ల తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని మన్నూర్ పూసల వెంకటయ్య కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని ఓడించి ఎత్తి రాజారావు శాసనసభ్యుడుగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచాడు కొద్ది రోజులకే తెలుగుదేశం పార్టీలో చేరాడు రోడ్లు భవనాల శాఖ మంత్రిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా అయ్యాడు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ్యులుగా 1999 నుండి చెన్నూరు పాత పాలకుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి పనిచేశారు ఈరోజు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి గౌరవ అధ్యక్షుడు బి సి ఐ ఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరంల

# జయంత్ విష్ణు నార్లీ కర్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు జయంత్ విష్ణు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి జననము 19 జూలై 1938 రోజున జననము మరణము 20 తారీకు మే 2025 రోజున భారతీయ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త విశ్వంలో జీవుల ఉనికి అనే అంశంపై సాధికారికమైన పరిశోధనలు జరుపుతున్న శాస్త్రవేత్తల్లో జయంత్ నార్నికల్ ఒకరు జననము 19 జూలై 1938 వయస్సు 88 సంవత్సరములు స్వగ్రామం కొల్హాపూర్ నేటి మహారాష్ట్ర భారతదేశం రంగములు ఫిజిక్స్ ఖగోళ శాస్త్రం వృత్తి సంస్థలు కేం బ్రిడ్జ్ విశ్వవిద్యాలయం టి ఐ ఎఫ్ ఆర్ మరియు ఐ యు సి ఎ ఏ చదువుకున్న సంస్థలు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం కేం బ్రిడ్జ్ విశ్వవిద్యాలయం పరిశోధన సలహాదారుడు ఫ్రెండ్ హోయల్ కాక్టోరల్ విద్యార్థులు తను పద్మనాభన్ ప్రసిద్ధి క్వా సి స్టడీ స్టేట్ కాస్మాలజీ హోయల్ నార్లికర్ థియరీ ఆఫ్ గ్రావిటీ ముఖ్యమైన పురస్కారాలు స్మిత్ ప్రైస్ 1962, పద్మభూషణ 1965,, ఆడం ప్రైస్, 1967 పద్మవిభూషణ, ఫ్రిక్స్ జూల్స్ జేన్సేస్ 2004, వ్యక్తిగత జీవితం మహారాష్ట్రలోని కొలహపూర్ లో 1938 జూలై 19 తేదీన పుట్టిన జయంత్ నార్లికర్ చిన్నతనం నుంచే చురుకైన విద్యార్థిగా గుర్తింపు పొందాడు తండ్రి బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ తల్లి సంస్కృత పండితురాలు నార్నికర్ భార్య పేరు మంగళ నార్నికర్ ఆమె గణిత పరిశోధకురాలు ప్రొఫెసర్ వారికి ముగ్గురు కుమార్తెలు గీతా గిరిజ లీలావతి విద్యా పరిశోధనలు బెనారస్ విశ్వవిద్యాలయంలోనే బిఎస్సి డిగ్రీ అందుకున్న జయంత్ కేంబ్రేట్ యూనివర్సిటీ నుంచి గణితంలో ఎంఏ చేశాడు ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త ఫ్రెండ్ పర్యవేక్షణలో పీహెచ్డీ సాధించాడు సైంద్ధ్రాంతిక భౌతిక కగోళ శాస్త్ర విశ్వసృష్టి కాస్మాలజీ శాస్త్రాలకు ఆయన సేవలు అందించాడు మొదట్లో క్రేయం బ్రిడ్జిలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ తీర్టెకల్ ఆస్ట్రానమీలో అధ్యాపకునిగా పనిచేసే స్వదేశానికి తిరిగి వచ్చి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ టి ఐ ఎఫ్ ఆర్ లో ప్రొఫెసర్గా 1972 నుండి 1988 వరకు పనిచేశాడు ఆపై పూణేలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ కు వ్యవస్థాపక డైరెక్టర్ గా పని చేశాడు ప్రస్తుతం రిటైర్ అయిన అక్కడే ఎమీరిటస్ ప్రొఫెసర్ హోదాలో పరిశోధనలు కొనసాగిస్తున్నాడు ఈయన ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన పరిశోధనలు గ్రహాంతరాలకు చెందిన సూక్ష్మజీవులను కనుగొన్నాడు బిగ్ బ్యాంకు సిద్ధాంతాలను ప్రతిపాదించినందుకు నార్లీ కర్ పేరు ఉందేడు 1994 నుండి 1997 కాలానికి ఇతను ఇంటర్నేషనల్ ఈస్ట్రో నామికల్ యూనియన్ వారి కాస్మాలజీ కమిషన్కు అధ్యక్షుడిగా పనిచేశాడు 41 కిలోమీటర్ స్ట్రాటో స్పియర్ నుండి సేకరించిన నమూనాల నుండి సూక్ష్మజీవులను పెంచిన అధ్యయనంలో నార్లికర్ పాల్గొన్నారు గ్రహాంతరాల్లో జీవం ఉందనే ఆయన వాదనకు 2001 జనవరిలో భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో హైదరాబాద్ లో జరిపిన ప్రయోగం బలం చేకూర్చింది ఓ భారీ బెలూన్ కు అనుసంధానించిన పేలోడును భూమి ఉపరితలం నుంచి 41 కిలోమీటర్ల ఎత్తులోని వాతావరణం లోకి ప్రయోగించి అక్కడ సూక్ష్మజీవుల ఉనికిని గుర్తించాడు భూమి నుంచి సూక్ష్మజీవులు ఇంత ఎత్తుకు వెళ్లలేవు కాబట్టి నీవు భూమికి సంబంధించినవి కావు ఇతర గ్రహాలకు సంబంధించిన జీవులే అక్కడి వాతావరణం ఉన్నావని నార్లికర్ అంచనా వేశాడు ప్రాణికోటి అవతరణలో గొప్ప మలుపు తెచ్చిన ఈ ప్రయోగం అంగారపుడి పై జరుపుతున్న ప్రయోగాలకు నాంది పలికింది నార్లికర్ జరిపిన ప్రయోగంలో కనుగొన్న సూక్ష్మజీవులు ఒక జాతికి తన గురువైన ఫ్రెండ్ హోయల్ పేరిట జెనీ బెక్టర్ హోలీ అని మరో జాతికి ఇస్రో పేరట బేసిల్లెర్స్ ఇస్రోనేస్ సిస్ అని మూడో జాతికి బేసిల్లెర్స్ ఆర్యభట్ట అని పేరు పెట్టాడు సైన్స్ ను సామాన్యుడికి చేరువ చేసేందుకు కృషి చేస్తున్న ఆయన ఇంగ్లీషు మరాఠీ హిందీ భాషల్లో సైన్స్ కు సంబంధించిన అనేక కథలు నవలలు రాశాడు మరణం ప్రఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ జయంతి విష్ణు



నార్లీకర్ 20వ తేదీ మే నెల 20 25న మహారాష్ట్రలోని పూణేలో తన నివాసంలో నిద్రలోనే కన్నుమూశాడు గత కొంతకాలంగా వృద్ధాప్యం కారణంగా ఆరోగ్యం క్షీణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు ఈరోజు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## బాలాయి చంద్ ముఖోపాధ్యాయ జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

బాలై చంద్ ముఖోపాధ్యాయ్




1999 నాటి భారతీయ స్టాంపుపై ముఖోపాధ్యాయ్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు దివంగత బాలాయిచంద్ ముఖో ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి జననము 19 జూలై 1899 రోజున జన్మించినాడు మరణము 9 ఫిబ్రవరి 1979 ఒక భారతీయ బెంగాలీ భాష రచయిత వైద్యుడు మరియు నాటక రచయిత ఆయన తన కలం పేరు బాణాపుల్ బెంగాలీలో అడవి పువ్వు అని అర్థం తో ప్రసిద్ధుడు ఆయన రచనలలో నవలలు కవిత్వం నాటకాలు వ్యాసాలు మరియు నాలుగు వందలకు పైగా చిన్న కథలు ఉన్నాయి ఈ చిన్న కథల ప్రక్రియలోనే ఆయన ఎక్కువగా గుర్తుండిపోతారు సాహిత్యానికి ఆయన చేసిన సేవలకు గాను భారత దేశపు మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషన్ను 1975లో ఆయనకు ప్రధానం చేశారు పుట్టింది 19 జూలై 1899 మణిహరి పూర్ణియా జిల్లా బెంగాల్ ప్రెసి డటటన్సీ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 9 ఫిబ్రవరి 1979 వయసు 79 సంవత్సరములు కలకత్తా పశ్చిమబెంగాల్ భారతదేశంలో మరణించినాడు ఇతర పేర్లు బనా ఫుల్ ఆల్ మేటర్ కలకత్తా మెడికల్ కాలేజ్ పాట్నా మెడికల్ కాలేజ్ మరియు హాస్పిటల్ వృత్తులు రచయిత కవి పాత లాజిస్ట్ గుర్తించదగిన పని డా నా వింగ్స్ స్తభార్ త్రినాఖండ బంధువులు అరవిందో ముఖో ఉపాధ్యాయ సోదరుడు అవార్డులు రవీంద్ర పురస్కార్ శరత్ శృతి పురస్కార్ పద్మభూషణ్ జీవితం ముఖో ఉపాధ్యాయ 1899 జూలై 19న బీహార్లోని పూర్ణియా జిల్లా ప్రస్తుతం కతిహార్ జిల్లాలోని మణిహరి గ్రామంలో జన్మించినాడు అతని కుటుంబం వాస్తవానికి ప్రస్తుతం పశ్చిమబెంగాల్లోని హోలీ జిల్లాలో ఉన్న షహకాలకు చెందినది అతని తండ్రి సత్య చరణ్ ముఖోపాధ్యాయ ఒక వైద్యుడు మరియు అతని తల్లి అతను తన సాహిత్య కార్యకలాపాలను ఆమోదించని ఉపాధ్యాయుడు నుండి దాచడానికి మొదట మన ఫుల్ అడవిపువ్వు అనే కలం పేరును తీసుకున్నాడు అతను జహ్రి బాగ్ కళాశాలలో చదివి తరువాత కలకత్తా మెడికల్ కాలేజీలో చేరాడు అతను 1968 లో కలకత్తాలోని లేక్ టౌన్ కు మారాడు మరియు 1979 ఫిబ్రవరి 9న అక్కడే మరణించినాడు అతను ప్రసిద్ధ బెంగాల్ చిత్ర దర్శకుడు అరబిందో ముఖోపాధ్యాయ యొక్క అన్నయ్య కథనాలకు బాగా ప్రసిద్ధి చెందాడు అవి తరచుగా కేవలం అరపేజీ పొడవు ఉండేవి మరియు పదునైన పరిశీలన మరియు అసాధారణ దృక్కోణంలో ఒకే శక్తివంతమైన క్షణం పై కేంద్రీకృతమై ఉండేవి కానీ అతని సాహిత్య జీవితం 65 సంవత్సరాల పాటు సాగింది మరి ఇందులో వేలాది కవితలు 586 కి పైగా చిన్న కథలు వాటిలో కొన్ని ఆంగ్లంలోకి అనువదించబడ్డాయి 60 నవలలు ఐదు నాటకాలు అనేక ఏకాంత నాటకాలు పాశ్యాత్పత్తు నేపథ్యం అనే ఆత్మకథ మరియు అనేక వ్యాసాలు ఉన్నవి అతని చిన్న కథలు తరచుగా పదునైన పరిశీలన అసాధారణమైన దృక్కోణాలు మరియు అద్భుతమైన కథనశైలితో నిర్వహించబడిన ఒకే శక్తివంతమైన క్షణం చుట్టూ తిరుగుతాయి అతని 100 వజయంతి సందర్భంగా భారత ప్రభుత్వం అతని చిత్రంతో కూడిన తపాలా బిళ్ళను జారీ చేసింది బెంగాలీ సాహిత్యం బి నై ముఖోపాధ్యాయ్ ఈరోజు ఇతని జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు నిర్వహించే అఖిలపక్ష సమావేశం వివాదంలో చిక్కుకుంది. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన రెబల్ ఎంపీలు ఏర్పాటు చేసిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)కి ఆహ్వానం పంపడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు సమావేశాన్ని బహిష్కరించాయి. గుర్తింపులేని పార్టీని అఖిలపక్ష సమావేశానికి ఎలా పిలిచారని ప్రశ్నించాయి. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్ ఈ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పీకర్ అధికారిక గుర్తింపు లేని పార్టీకి సమావేశంలో చోటు కల్పించడం సరికాదన్నారు. పార్లమెంట్ అధికారిక వెబ్‌సైట్‌లో ఇప్పటికీ ఆ పార్టీ ఎంపీలు తృణమూల్ సభ్యులుగానే నమోదై ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో వారికి ప్రత్యేక పార్టీ హోదాతో ఆహ్వానం పంపడం అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. తృణమూల్‌కు చెందిన సుమారు 20 మంది రెబల్ ఎంపీలు ఇటీవల నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరారు. అయితే ఆ పార్టీకి ఇంకా అధికారిక గుర్తింపు లభించలేదు. ఈ అంశమే ఇప్పుడు అఖిలపక్ష సమావేశం చుట్టూ రాజకీయ చర్చకు దారి తీసింది. మరోవైపు ఎన్‌సీపీఐ పార్లమెంటరీ పక్ష నేత కాకోలి ఘోష్ దస్తిదార్ స్పందించారు. తమ పార్టీకి అఖిలపక్ష సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్‌లో తమ అభిప్రాయాలు వినిపించే అవకాశంగా దీన్ని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారం రోజుల విదేశీ పర్యటనకు ఆదివారం బయల్దేరారు. తూర్పు ఐరోపాలోని మాల్డోవా, నార్త్ మాసిడోనియా, రొమేనియా దేశాల్లో ఆమె పర్యటించనున్నారు. భారత రాష్ట్రపతి మాల్డోవా, నార్త్ మాసిడోనియాలకు వెళ్లడం ఇదే తొలిసారి కావడం ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యాన్ని ఇచ్చింది. అలాగే, మూడు దశాబ్దాల తర్వాత భారత రాష్ట్రపతి రొమేనియాలో పర్యటించనున్నారు. జులై 19 నుంచి 25 వరకు సాగే ఈ పర్యటనలో భాగంగా మూడు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా చర్చలు జరుపుతారు. పర్యటన తొలి అంకంలో మాల్డోవా అధ్యక్షురాలు మైయా సాందు ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తారు. అనంతరం నార్త్ మాసిడోనియాకు వెళతారు. ఈ రెండు దేశాల్లోని అధ్యక్షులు, పార్లమెంట్ స్పీకర్లతో రాష్ట్రపతి ముర్ము సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ఫోరమ్‌లలో ప్రసంగించడంతో పాటు ప్రవాస భారతీయులతోనూ భేటీ అవుతారు. పర్యటన చివరి అంకంలో భాగంగా జులై 23 నుంచి 25 వరకు రొమేనియాలో పర్యటిస్తారు. ఈ పర్యటనతో ఆయా దేశాలతో భారత సంబంధాలకు కొత్త ఊపు వస్తుందని విదేశాంగ శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. పెట్టుబడి అవకాశాలను పరిశీలించేందుకు రాష్ట్రపతి వెంట ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధి బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటోంది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551